



అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 21 మే 2025

# విద్యా ప్రమాణాలను పెంచేందుకు మేధావుల సమావేశం ఏర్పాటు చేయాలి

అనంతపురం, మే 20 (అనంత ప్రభ)

హొవిద్యా ప్రమాణాలను పెంచేందుకు సత్వరమే రాష్ట్ర ప్రభుత్వం విద్య పరిరక్షణ కమిటీ, ఉపాధ్యాయ సంఘాలు ప్రజా సంఘాలతో కలిపి మేధావుల సమావేశం ఏర్పాటు చేయాలని, అలాగే ఉపాధ్యాయుల కేటాయింపులో ఈ క్రింది విషయాలను గమనంలోకి తీసుకోగలరని రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, విద్య పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విలేఖరుల సమావేశంలోడా రామచంద్రహొ మాట్లాడుతూ ఫౌండేషన్ పాఠశాలల్లో 1, 2 తరగతులకు నమోదు 20 దాటిన దగ్గర రెండవ ఎస్జీటీ ఇవ్వాలి. బేసిక్ పాఠశాలలో నమోదు 41 దగ్గర 3 వ పోస్ట్ ఇచ్చి,హొనమోదు 45 దగ్గర నాలుగు పోస్టులు ఇవ్వడం కంటే బేసిక్ పాఠశాలల్లో 20:1 ప్రధానం.నమోదు 60 నుంచి ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఆహ్వానిస్తున్నాము. అయితే, అందుకొరకు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను బలహీనపరచరాదు. 6,7,8 అప్పర్ ప్రైమరీ సెక్షన్లు నమోదు 60 వరకు 4గురు, 61 నుండి 75 వరకు 5గురు స్కూల్ అసిస్టెంట్లు, 76 నుంచి 100 వరకు 6 స్కూల్ అసిస్టెంట్లు ఇవ్వాలి. యూపీలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను ఇవ్వాలి. హై స్కూళ్లలోనమోదు 75 లోపు కూడా హెడ్ మాస్టర్, పీఈటీలలో కనీసం ఒక పోస్ట్ ఇవ్వాలి. లేకపోతే పాఠశాల నడపడం కష్టం. హై స్కూళ్లలో తరగతిలోహొ విద్యార్థుల సంఖ్య 50 దాటిన దగ్గర రెండవ సెక్షన్ తప్పక ఇవ్వాలి.ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల లన్నింటిలో విద్యా హక్కు చట్టం ప్రకారం 8వ తరగతి వరకు మాతృభాషా మాధ్యమం అమలు చెయ్యాలి. గత ప్రభుత్వం జీఓ 117 ద్వారా ఐదు ప్రధాన సమస్యలను సృష్టించింది.పాథమిక పాఠశాలలను నిలువునా రెండు ముక్కలు చేసి 3, 4, 5 తరగతుల బాలబాలికలను ఉన్నత పాఠశాలలకు పంపింది. అత్యధిక సందర్భాల్లో ఉన్నత పాఠశాలలకు వెళ్ళిన విద్యార్థులు నిర్లక్ష్యానికి గురికాగా, 1, 2 రెండు తరగతులతో మిగిలిపోయిన ఫౌండేషన్ పాఠశాలలతో కలిపి సుమారు 15 వేల ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా దిగజారిపోయాయి.1 నుంచి 8 వరకు ఉండే అత్యధిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య ఎనిమిది నుంచి నాలుగు లేదా ఐదుకు తగ్గించారు. ఆ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అత్యధిక ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడు, పి.ఇ.టి పోస్టులు రద్దు చేశారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత విభాగాల్లో తరగతి గదిలో విద్యార్థుల గరిష్ఠ సంఖ్య వరుసగా 30, 35, 40/50 నుంచి వరుసగా 40, 52, 60గా మార్చారు. ఇంకా, వారానికి ఉ పాధ్యాయులు గరిష్టంగా బోధించాల్సిన పీరియడ్స్ 32 నుంచి 42కు పెంచారు. దీంతో విజయవంతంగా నడుస్తున్న ఎక్కువ నమోదు గల పాఠశాలలు అవసరమైన ఉపాధ్యాయ పోస్టులు కోల్పోయి నష్టపోయాయి.హొ ప్రభుత్వ పాఠశాలల్లో సమాంతరంగా నడుస్తున్న మాతృభాషా మాధ్యమ విభాగాలు రద్దు చేశారు. జీఓ 117 రద్దు చేయమని, పాఠశాల పునర్వ్యవస్థీకరణ జీఓ 84ను, ప్రాథమిక విద్య అందుబాటు దూర పరిమితి పెంపు జిఓ 85 ను రద్దు చేయాలని అన్ని ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు కూడా డిమాండ్ చేశాయి. కానీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు. విద్యార్థి–ఉపాధ్యాయ నిష్పత్తి విషయంలో ' తగిన స్థాయిలో లేదు. ఆపైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు 'విద్యాహక్కు చట్టానికి మినహాయింపుగా' ఇచ్చిన ఒక తీర్పును ఉపయోగించుకుని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థి నమోదు 20 వరకు ఒకే ఒక్క ఉపాధ్యాయుడ్ని



ఇస్తూ వచ్చారు. ఇప్పుడు అందులో మార్పులేదు. ఇక, నమోదు 21–40 స్లాబ్‌లో విద్యాహక్కు చట్టం ప్రకారం ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయిస్తున్నారు,హొఒక ఉపాధ్యాయుడ్నే కేటాయించడం ఒక కొత్త కత్తిరింపు. ఆదర్శ పాఠశాలల స్థాపన పేరున ఈ కత్తిరింపులు జరుగుతున్నాయి. నమోదు 41–60 ఉన్న ప్రాథమిక పాఠశాలలను బేసిక్ పాఠశాలలుగా పరిగణిస్తూ ఇద్దరు ఉపాధ్యాయుల చొప్పున మాత్రమే ఇవ్వబోతున్నట్లు ఇటీవల మెమో బట్టి తెలుస్తుంది. ఈ స్లాబ్‌లో మూడవ ఉపాధ్యాయుడ్ని ఎందుకివ్వకూడదు? ఈ స్లాబ్‌లో కనీసం ప్రతి పంచాయితీకి ఒక పాఠశాల ఉంటుంది. మూడవ పోస్టును కేటాయించి వాటిని బలపరచవచ్చు, ఇంకా బాలబాలికల నమోదు 40, 60, 90 దాటిన ప్రాథమిక పా–ఠశాల అన్నింటికీ విద్యాహక్కు చట్టానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక పోస్టును ఇస్తే ప్రాథమిక స్థాయిలో సార్వత్రికంగా విద్యా ప్రమాణాలు పెరుగుతాయి. అత్యధిక పాఠశాలలు ఆదర్శ పాఠశాల వైపు అడుగులు వేయగలుగుతాయి. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నమోదు కూడా పెరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఇచ్చే ఆ పోస్టును ఆంగ్ల భాషా బోధనకు ఉద్దేశించవచ్చు. మాతృభాషా మాధ్యమం, ఆంగ్లభాషా బోధన రెండూ సాధించవచ్చు. ఇందుకోసం ప్రభుత్వం కొత్తగా పోస్టులు మంజూరు చేయవలసిన అవసరం లేదు. ఇప్పటికే మంజూరై ఖాళీగా ఉన్న పోస్టులను మార్పు చేసి నింపితే సరిపోతుందనిడా. రామచంద్ర,హొ డా. ముచ్చుకోట సురేష్ బాబు, ఆర్పీఎస్‌హొనాయకులు జీవీ ఉజ్వల్, పౌర స్పందన వేదిక నాయకులు ప్రొ జి. వెంకట శివారెడ్డి తదితరులు రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు

## 40రోజుల్లో 40ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న నాయకున్ని ఓడించాం



అనంతపురం, మే 20 (అనంత ప్రభ)

మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా, జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, అనంతపురం టిడిపి పరిశీల కూడా లక్ష్మీనారాయణ

అనంతపురం నియోజకవర్గ మహానాడులో వేలాదిగా పాల్గొన్న టిడిపి నాయకులు కార్యకర్తలు,23వేలు ఉన్న సభ్యత్వాలు సంఖ్య 78వేలకు చేరింది

వచ్చే మహానాడుకు అర్బన్ లో పార్టీ తిరుగలేని శక్తిగా ఎదుగుతుంది

పార్టీ ఉంటుందా లేదా అన్నచోటు నుంచి 164స్థానాలతో విజయం సాధించాం

దీనికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ,మంత్రి నారా లోకేష్ కోటి సభ్యత్వాలతో పార్టీ మరింత బలోపేతం చేశారు

ఈ సభ్యత్వాల ద్వారా 5మంది కార్యకర్తల కుటుంబాలకు 25లక్షల సాయం అందింది

పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుంది

నా గెలుపు కోసం పని చేసిన ఎవర్నీ మర్చిపోలేదు

పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవు.. ఉన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రూపు మాత్రమే

ఇప్పటికే 65కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి

అక్టోబర్–2 నాటికి డంపింగ్ యార్డ్ లో చెత్త ఉండదు

త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమివంక ప్రొటెక్షన్ వాల్

ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు ఐదేళ్లలో రుద్రంపేట రోడ్డు వేయించలేకపోయారు

ఇలాంటి ఎన్నో పెండింగ్ పనులు మనమే పూర్తి చేశాం

ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తున్నాం

పార్టీలో చిన్న కార్యకర్త దగ్గర నుంచి నా వరకు అంతా ఒక్కటే.. ఐక్యంగా పని చేద్దాం.మహానాడు వేదికగా ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు

## ఇంజనీరింగ్ అసిస్టెంట్లను అన్ని డిపార్ట్మెంటులో విలీనం చేయండి

- జిల్లా లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ప్రమోషన్ కల్పించండి
- ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అధిక పని భారం వల్ల
- కాంట్రాక్ట్ పనుల్లో నాణ్యత లోపిస్తుంది.
- ఇ, అసిస్టెంట్ కు ప్రమోషన్ కల్పించి ఆదుకోవాలి
- జిల్లా ప్రెసిడెంట్ మైలారప్ప



అనంతపురం, మే 20 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నందు మంగళవారం రోజున ఇంజనీరింగ్ అసిస్టెంట్ల జిల్లా ప్రెసిడెంట్ మైలారప్ప జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను కలిసి గ్రామ వార్డు సచివాలయాలలో ప్రభుత్వం ఇంజనీరింగ్ అసిస్టెంట్ పై అధిక పని భారం మోపడంతో గ్రామస్థాయి నుండి పట్టణ సాయి వరకు ఇంజనీరింగ్ వర్కులపై నాణ్యత లోపిస్తుందని అందువల్ల ఇంజనీరింగ్ అసిస్టెంట్ లో పనివారాన్ని తగ్గించి ప్రమోషన్ కల్పించి అన్ని శాఖలలో విలీనం చేయాలని జిల్లా ప్రెసిడెంట్ మైలారప్ప జిల్లాలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ సమస్యను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు వివరించారు. అనంతపురం లో అసోసియేషన్ అఫ్ సెక్రెటేరియట్ రిజిస్ట్రేషన్ నెంబర్. 231/2023 వారు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను అన్ని డిపార్ట్మెంట్ లలో విలీనం చేసి ప్రమోషన్ ఛానల్ కల్పించాలని, ప్రభుత్వం చెపడుతున్న రేషియోనాలిజషన్ ప్రక్రియ చాలా నష్టం జరుగుతుందిని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు చాలా ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న రేష్నలైజేషన్ ప్రక్రియలో రెండు లేకపోతే మూడు సచివాలయం లను క్లస్టర్ గా ఇవ్వడం వల్ల అన్ని డిపార్ట్మెంట్స్ ( పంచాయతీ రాజ్ వర్క్స్, ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్, హౌసింగ్ మైనర్ ఇరిగేషన్ మరియు పంచాయతీ పనులు) ఒకేసారి చేయాల్సి పరిస్థితి ఏర్పడుతుంది. మరియు వర్క్స్ లో నాణ్యత లోపించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను బాధ్యులు గా చేస్తున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమం లో అసోసియేషన్ అఫ్ సెక్రెటేరియట్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సల్మాన్ బాషా, జిల్లా ప్రెసిడెంట్ మైలారప్ప,

జిల్లా వైస్ ప్రెసిడెంట్ అఖిల్ కుమార్, పవన్ కుమార్ ఆర్గనైజషన్ సెక్రెటరీ మరియు ఇతర సంఘ సభ్యులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల దిశగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మరో అడుగు

ధర్మవరం, మే 20 (అనంత ప్రభ)

ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, ధర్మవరం రూరల్ మండలంలోని నెలకోట గ్రామంలో ఎప్పటి నుంచో ఉన్న మంచినీటి కొరతకు శాశ్వత పరిష్కారం లభించనుంది. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి సూచనల మేరకు, గురువారం గ్రామంలో బోరు పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు స్వయంగా ప్రారంభించి, పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. గ్రామ ప్రజలు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను గుర్తించి, తక్షణమే స్పందించిన ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు, సంబంధిత అధికారులను ఆదేశించడంతో బోరు వేయడానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మంత్రి సత్యకుమార్ యాదవ్ గారికి, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మా గ్రామంలో త్రాగునీటి సమస్యతో చాలా కాలంగా ఇబ్బంది పడుతున్నాం. ఇప్పుడు బోరు వేయించడంతో ఆ సమస్యకు మార్గం దొరికింది. ఇది మా గ్రామానికి ఓ గొప్ప ఆశీర్వాదం, అని వారు పేర్కొన్నారు.



అదేవిధంగా ప్రధానమంత్రి కిసాన్ విద్యుత్ యోజన ద్వారా గ్రామాల్లో 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించేందుకు చేపడుతున్న అభివృద్ధి పనులను కూడా హరీశ్ బాబు సమీక్షించారు. విద్యుత్ లైన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లు, పునర్నిర్మాణ పనుల పురోగతిని అధికారులచే తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంతో పాటు గృహ వినియోగానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించబడుతుంది. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించేందుకు, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా హరీశ్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నేలకోట రాము, బిల్లే శ్రీనివాసులు, సుబ్బారావుపేట పవన్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సమస్యలపై పోరాడుతున్న ఉపాధ్యాయ సంఘాలకు సంపూర్ణ మద్దతు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఈ ఎఫ్ )

అనంతపురం, మే 20 (అనంత ప్రభ)

అనంతపురం.(అనంత ప్రభ)అనంతపురం ఈరోజు రాష్ట్రంలో ఉ పాధ్యాయ బదిలీలు, పాఠశాలలు పునర్వ్యవస్థీకరణ మరియు పదోన్నతులు తదితర సమస్యలపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు జోక్యం చేసుకుని చర్చించి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ కోరారు.

అదేవిధంగా గత ప్రభుత్వం ఆరు రకాల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థ ను చిన్నాభిన్నం చేసింది.ఇప్పుడు ఈ ప్రభుత్వం 9 రకాల పాఠశాలలుగా విభజించడం వల్ల విద్యా వ్యవస్థ మరింత చిన్నాభిన్నం కావడానికి అవకాశం ఉందన్నారు. పై రెండు పద్ధతులు కాకుండా పూర్వ పద్ధతిలోనే పాఠశాలలను కొనసాగించాలన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలోనూ విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా పాఠశాలలో ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి సబ్జెక్టుకు టీచర్ ను నియమించాలన్నారు. రద్దు అయినా ఉపాధ్యాయ పోస్టులను వెంటనే పునరుద్ధించాలి.పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం తో పాటు, తెలుగు మీడియం ను సమాంతరంగా కొనసాగించాలన్నారు. ఇలా అనేక సమస్యలపై పోరాడుతున్న ఉపాధ్యాయ సంఘాలకు, నాయకులకు మా సంపూర్ణమైన మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో ఆర్ఈఎఫ్ జాతీయ కోఆర్డినేటర్ జి నాగభూషణం రాష్ట్ర కో కన్వీనర్లు జి శ్రీనివాసులు ఎం ఓబులేసు మర్రి స్వామి బి రాజశేఖర్ బి ఉమాశంకర్ ఆర్ మల్లికార్జున బి నారాయణప్ప జిల్లా అధ్యక్షులు టి రాజా రమేష్ రాయలసీమ కో కన్వీనర్లు ఎ నాగభూషణం టి ఆదినారాయణ డి వరదరాజులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాఘవేంద్రరావు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్ మహేష్ నాయక్ జి రామాంజనేయులు వి రామకృష్ణ భీమేశ్వరయ్య ఆర్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

## రాకెట్ల పిహెచ్సి నందు బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

ఉరవకొండ, మే 20 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం రోజున బేటి బచావో –బెటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాకెట్ల నందు హెల్త్ ఎద్యుకేటర్ ఎస్ ఎండి షఫీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగరంగయ్య, పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేటి బచావో బేటి పడావో ఆడ పిల్లను సంరక్షిద్దాం ఆడ పిల్లను చదివిద్దాం అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కొంతమంది ఆడపిల్లలను చదివించకుండా సరైన వివాహ వయస్సు రాకుండానే బల్య వివాహాలు పెళ్లి చేస్తున్నారని ఇది అమానుషమని వారు అన్నారు. పుస్తకాలు మోసే వయసులో పుస్తెల భారం వద్దని చిన్నవయసులో పెళ్లివలన అమ్మాయి ల శారీరిక మానసిక ఆరోగ్యం క్షీణీస్తోందని గృహహింస, లైంగిక హింసకు దారితీస్తుందని అన్నారు. బాల్య వివాహాల వలన అమ్మాయి ల చదువు పాడవుతుందని, భవిష్యత్తు అంధకారం అవుతుందని




అన్నారు. పుట్టబోయే పిల్లలపై ప్రతికూల ప్రభావం పడి బరువు తక్కువ పిల్లలు పుట్టడం, చనిపోయిన పిల్లలు పుట్టడం అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలు పుట్టడం లాంటివి జరుగవచ్చు నని తెలిపారు. అలాగే గర్భస్థ లింగనిర్ధార పరీక్షలు నిర్వహించి గర్భంలో ఉ న్నది ఆడ శిశువు అయితే భృణ హత్యలకు పాల్పడు తున్నారని ఇది శిక్షరమైన నేరమని వారుఅన్నారు.

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జి.శేఖర్, స్వర్ణలత, స్టాఫ్ నర్సులు సునీత, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన అనంతపురం అర్బన్ పసుపు పండుగ మినీ మహానాడు..!




అనంతపురం, మే 20 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి వెంకట ప్రసాద్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమంలో భాగంగా, జెండా వందనం నిర్వహించి, అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించాం.
కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ గారు, పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణ గారు, రాష్ట్ర, జిల్లా, నగర స్థాయి టిడిపి అనుబంధ సంఘాల నేతలు భారీగా హాజరయ్యారు.పార్టీ పునాదులు బలపడేలా, ప్రజా సంక్షేమ లక్ష్యంగా ముందుకు సాగుతున్న మన టీడీపీ కుటుంబానికి ఇది మరొక మైలురాయి అంటూ తెలిపారు.

## దేశ సైనికులకు సంఘీభావంగా మన అందరి నినాదం ఒకటే ఏక్తా తిరంగ్.. ఎమ్మెల్యే అమిలినేని




కళ్యాణదుర్గం, మే 20 (అనంత ప్రభ)
పట్టణం ప్రజావేదిక నుంచి వేలాది మంది దేశభక్తులు జాతీయ పతాకాన్ని చెత్తపట్టుకుని పెద్ద ఎత్తున భారత్ మాతాకి జై అంటూ, అమరులైన జవానులకు జోహార్లు అర్పిస్తూ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారితో కలసి వాల్మీకి కూడలి వరకు ఎక్తా తిరంగ్ ర్యాలీ చేపట్టారు ..ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ
ఏప్రిల్ 22న పహాల్గామ్ లో ఉగ్రవాదులు చొరబడి మన దేశ పౌరులను విచక్షణా రహితంగా 26 మందిని కాల్చి చంపారు. అందులో భాగంగానే మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు ఆపరేషన్ సిందూర్ ప్రారంభించడం జరిగిందని, మన సైనికులు చూపిన సాహసంతో ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిందని, మన సైనికులు చూపిన తెగువ, ధైర్య సాహసాలతో పాకిస్థాన్ తోకముడిచిందని అందుకు మన సాయుదదలాలను గౌరవించేందుకు దేశవ్యాప్తంగా తిరంగ్ ర్యాలీలు చేపడుతున్నారని తెలిపారు. మన సైనికుడు కల్లితాండా వాసి మురళి నాయక్ కూడా ఇదే ఆపరేషన్ సిందూర్ లోనే వీరమరణం పొందాదని ఆయనకు మనందరం ఘనంగా నివాళులు అర్పించి ఆయన ధైర్య సాహసాలు యువతకు మార్గదర్శనం అవుతుందని తెలిపారు ..

## వివాహాలకి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం నాగులగుడ్డ వెంకటరమణ



శింగనమల, మే 20 (అనంత ప్రభ)
సింగనమల మండలం మండల కేంద్రంలో నాగులగుడంగ్రామానికి చెందిన వన్నూరప్ప లక్ష్మీనారాయణమ్మ కుమార్తె వివాహం కు 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వైసిపి నాయకులు నాగలగుడం వెంకటరమణ అలాగే గురుగుంట్ల గ్రామంలో నాగన్న తిరుపాలమ్మ ల కుమార్తె రేష్మ వివాహముకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తారు
అలానే వారి వైవాహ జీవితం నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో పిల్లాపాపలతో నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని దీవించారు దేవుడు ఆశీస్సులతో భవిష్యత్తులో వారికి కావాల్సిన సహాయం చేయడానికి ముందు ఉంటానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో గురుగుంట్ల గ్రామవాసులు శ్రీనివాసులు నడిపి ఆంజనేయులు సతీష్ లక్ష్మన్న శివ పవన్ కుమార్ నాగులగుడం గ్రామవాసులు రమేష్ లక్ష్మణ్ వి.గంగాధర్ నల్లప్ప కుల్లయప్ప నగముని మళ్లీ తదితరులు పాల్గొన్నారు

## విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలి



పుట్టపర్తి, మే 20 (అనంత ప్రభ)
జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు ఈరోజు సాయంత్రం జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.
అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు.
పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

## ఆఫీస్ బాయ్ పై ఎక్సైజ్ సీఐ దాడిని ఖండించిన రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ ఆనంద్



ఆత్మకూరు, మే 20 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆనంద్ జిల్లాలో నాయి బ్రాహ్మణలపై జరుగుతున్న దాడులు ఆయన తీవ్రంగా ఖండించారు. ఇటీవల కళ్యాణదుర్గం ఎక్సైజ్ స్టేషన్లో ఆఫీస్ బాయ్ గా పని చేస్తున్న నాని పై ఎక్సైజ్ సీఐ హసీనా భాను చేసిన దాడి చాలా దుర్మార్గమని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎక్సైజ్ స్టేషన్లో ఆఫీస్ భాయిగా పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ కులస్థుడైన నాని పై ఎక్సైజ్ హసీనా భాను చెప్పుతో దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అక్రమాలకు అలవాటు పడ్డ కళ్యాణదుర్గం ఎక్సైజ్ సిఐ హసీనాభాను ఆఫీస్ బాయ్ పై చెప్పుతో దాడి చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కర్ణాటక మద్యం రాష్ట్ర సరిహద్దులు దాటుతున్న విషయాన్ని గమనించిన హసీనా భాను అక్రమంగా మద్యం కర్ణాటక సరిహద్దులు దాటి ఆంధ్రాకు తరలిస్తున్న వారి నుండి అవినీతి అక్రమంగా సొమ్మును వసూలు చేయాలంటూ ఆఫీస్ బాయ్ ఒత్తిడి తేవడంతో ఆఫీస్ బాయ్ నాని (ససేమీరా) అంటూ అక్రమ వసూళ్లను ఖండించినందుకు ఆఫీస్ బాయ్ పై తీవ్ర సాయిలో ధ్వజమెత్తి చెప్పుతో దాడి చాలా దుర్మార్గమని ఇలాంటి మరల పునరావృతం కాకుండా ఎక్సైజ్ సీఐపై పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆనంద్ అన్నారు.

## జిల్లా కలెక్టర్,ని కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్



కూడేరు, మే 20 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా ప్రజల సమస్యల గూర్చి జిల్లా కలెక్టర్ ని మంగళవారం కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,కి దృష్టికి జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలపై రైతుల గురించి వినతి పత్రం ద్వారా అందజేసినట్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు విలేకరులకు తెలియజేశారు, ఈ సందర్భంగా విలేకరులతో బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ విత్తన వేరుశనక్కాయలు సకాలంలో రైతులకు అందచేయవలనని జిల్లా వ్యాప్తంగా పలు గ్రామపంచాయతీలో గ్రామాల్లోని నీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు వారి దృష్టికి రావడంపై బిజెపి రాజేష్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు, అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ దేవాలయాల భూములు అన్యా కాంతముగా పలువురు అక్రమించుకున్నట్లు అలాంటి వారి నుండి ఆయా దేవాలయాలకు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో వర్తించేలా ప్రయత్నించవలెనని,221%ూ% భూములగురించి, అలాగే గ్రామ పంచాయతీ సచివాలయం నుండి మండల జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఫోటో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్,ని కోరడం జరిగినది,
అలాగే జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఇంకా ఏమైనా ప్రజా సమస్యలు మీ దృష్టి నుండి తీసుకువస్తే వాటిని కూడా వెంటనే పరిస్కారం చూపుతాను అని జిల్లా కలెక్టర్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలోఅశోక్ నగర్ మండలం అధ్యక్షులు లక్షమన్, బుక్కరాయసముద్రం మండల అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, ముష్టురుఆంజనేయులు, దామోదర్,జమాదగ్ని తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ గారి ఆశయం గొప్పదే కానీ అధికారుల తీరే అధ్వాన్నం....!



అనంతపురం, మే 20 (అనంత ప్రభ)
స్థానిక అనంతపురం జిల్లా నందు ప్రతి సోమవారం కలెక్టరేట్ రెవెన్యూ భవనం నందు నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎరుకుల యువ సైన్యం వ్యవస్థాపకులు పోలా వీరా తన అభిప్రాయాన్ని మీడియా తమ ఆవేదన పంచుకున్నారు,
జిల్లా కలెక్టర్ గారు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వినూత్న రీతిలో ప్రజల చెంతకి ప్రజా సమస్యల పరిష్కారం వేదికను దగ్గర చేస్తూ వారి యొక్క సమస్యలను వింటూ పరిష్కారమే ధ్యేయంగా కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ కిందిస్థాయి యొక్క అధికారుల తీరు మాత్రం మారడం లేదు, దాని ఫలితంగా ఎవరైతే బాధితులు ఉన్నారో ఆ బాధితులని భయభ్రాంతులకు గురి చేసే విధంగా కిందిస్థాయి అధికారులు వ్యవహరించడం అనేది చాలా దుర్మార్గమైన చర్య భావిస్తూ అదేవిధంగా జిల్లాలో ఎస్సీ ఎస్టీ మహిళల పట్ల జరుగుతున్నటువంటి దాడులను అరికట్టడంలో విఫలమయ్యారని అదేవిధంగా బాధిత కుటుంబాలకి రాష్ట్ర ప్రభుత్వం చేయూతను అందించడంలో నిర్లక్ష్యం వహించే తీరుపైన కోలా వీరాంజనేయులు అధికారుల నిర్లక్ష్య వ్యవహార తీరుపై దుయ్యపట్టారు,
కావున జిల్లా కలెక్టర్ వారు సుధూర ప్రాంతాల నుంచి ఎంతో నమ్మకంతో న్యాయం జరుగుతుందనే ఆశతో వసన్నుటువంటి బాధితుల సమస్యల పరిష్కారం కోసం నెలలో ఒకసారి సమీక్ష నిర్వహించి ఆ యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని సుమన్ టీవీ ద్వారా ఎరుకల యువ సైన్యం పోలా వీరాంజనేయులు కోరడం జరిగింది

## వర్షం కారణంగా సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

అనంతపురం, మే 20 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాలో వర్షాలు తరచూ కురుస్తున్నందున సబ్ యూనిట్ అధికారులు ముందు జాగ్రత్త చర్యగా గ్రామాలకు వెళ్లి వైద్యా సిబ్బంది సహాయ సహకారాలతో గ్రామపంచాయతీ కార్యదర్శులతో మమేకం చేసుకొని ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించాలని జిల్లా మలేరియా అధికారి డి ఓబులు
మంగళవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు జరిగిన అధికారుల సమావేశంలో తెలియజేశారు
ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో లో లైనింగ్ ఏరియాలను గుర్తించి గంబు సియా చాపలను వదలడానికి అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు జిల్లాలో వలస వచ్చిన ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంత ప్రజలకు మలేరియా వ్యాధి సోకకుండా గ్రామాలలో తప్పక చర్యలు అమలుపరచాలని జిల్లా మలేరియా అధికారి సమావేశంలో చెప్పారు వర్షపాతం అధికంగా ఉమ్మడి జిల్లాలో కురుస్తున్నందున ఆయా ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు అంటూ వ్యాధులు ప్రబలకుండా సత్వరమే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు ఈ సమావేశంలో జిల్లా సహాయ మలేరియా అధికారి కే సత్యనారాయణ ప్రసంగిస్తూ నీటి నిల్వలను గుర్తించి సిబ్బంది మలేరియా వర్కర్ల చేత దోమల నివారణ మందులను గ్రామాలలో పిచికారి చేయించాలన్నారు మరియు జిల్లాలో ప్రతి గ్రామంలో ఇంటింటికి ఫీవర్ సర్వే సిబ్బంది చేత చేయించాలన్నారు జ్వరం కేసులు నమోదు అయినట్లయితే వెంటనే సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సిబ్బంది తరలించి అత్యవసర చికిత్స చేయించాలన్నారు
ఈ సమావేశంలో ఎం పి హెచ్ ఓ లు కే గిరిధర్ రెడ్డి బత్తుల కోదండరామిరెడ్డి టి రమేష్ కే మున్ ఆఫ్ శ్రీనివాసులు మద్దయ్య తిరుపాల్ రామకృష్ణ హెల్త్ సూపర్వైజర్లు నూర్ భాషా శ్రీధర్ లోకేశ్వర్ రెడ్డి పోచం రెడ్డి రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజాప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



రాప్తాడు, మే 20 (అనంత ప్రభ)
విజయవాడ తాడేపల్లి లోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజున స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తో పాటు రామగిరి,మండల స్థానిక ప్రజాప్రతినిధులు, మరియు మండల వైసీపీ నాయకులు హాజరయ్యారు

## 22-05-2025 హనుమాన్ జయంతి మహోత్సవం



శింగనమల, మే 20 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా శింగనమల మండలం శింగనమల మరవకొమ్మ క్రాసులో వెలసిన శ్రీ మరవ ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి మహోత్సవం 22-05-2025 గురువారం నిర్వహించబడును.శ్రీ ఆంజనేయస్వామి జయంతి వేడుకలలో భాగంగా ఉదయం 8 గంటల నుండి స్వామి వారికీ ప్రత్యేక అభిషేకాలు మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడును.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. స్వామివారి భక్తాదులు పూజ కార్యక్రమంనకు మరియు అన్నదాన కార్యక్రమంను జయప్రదం చేయగలరని మా మనవి.అందరికి ఇదే మా ఆహ్వానంగా భావించగలరు.హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొని స్వామివారి అశీస్సులు పొందగలరని మనవి.
స్వామివారి భక్తబృందం మరియు శింగనమల మండల ప్రజలు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను గుణాత్మకంగా పంపిణీ చేయాలి



పుట్టపర్తి, మే 20 (అనంత ప్రభ)
రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు 100 శాతం అనుకూల స్పందన వచ్చే విధంగా పనిచేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కన్ఫరెన్స్ హాల్ నందు ఫీడ్‌బ్యాక్ మెరుగుదల గురించి జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ
ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను గుణాత్మకంగా పంపిణీ చేయాలని ఆదేశించారు అన్న క్యాంటీన్లు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా మున్సిపల్ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, ఆహార నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు, ఆసుపత్రిలో వైద్య సిబ్బంది, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా డి సి హెచ్ ఓ, మరియు డిఎంహెచ్ ఓ పర్యవేక్షణ కలిగి ఉండాలని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్లలో మరుగుదొడ్లు, సౌకర్యము, బస్సులు సకాలంలో రాక పోకలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు.దీపం పథకం గ్యాస్ డెలివరీ బాయ్‌లు పౌరుల నుండి అదనపు మొత్తాన్ని వసూలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.




## రైతులు,వ్యవసాయకూలీలు,వ్యవసాయకార్మికుల ఋణాలను మాఫీచేయాలి




శింగనమల, మే 20 (అనంత ప్రభ)
సంయుక్తకిసాన్ మొర్చా పిలుపుమేరకు శింగనమలమండలము కల్లుమడిగ్రామములో కేంద్రప్రభుత్వానికివ్యతిరేకంగా రైతులతో కలిసి నిరసన
ఈసంధర్బంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,
కేంద్ర ప్రభుత్వం 2014 సంవత్సరం నుండి అధికారంలో వచ్చినప్పటినుండి రైతులు వ్యవసాయ కూలీలు కార్మికుల పట్ల అత్యంత కర్కశంగా వ్యవరించడం జరుగుతున్నది ఎన్డీఏ ప్రభుత్వం రైతుల పట్ల గాని కార్మికుల పట్ల గాని ఏమాత్రం పట్టించుకోవడము లేదు ఎందుకనగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల కోసం ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతే పరిహారం కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేసినా కూడా చీమకుట్టినంత కూడా లేదు రైతులను రైతు నాయకులను కార్మికులను కార్మిక నాయకులను ఉక్కుపాదంతో అణిచివేయడం జరుగుతున్నది అందుకోసం రైతు సంఘాలుగా డిమాండ్ చేయడం ఏమంటే పండించిన పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫార్సులు మేరకు సీ2ం 50 ప్రకారం మద్దతు ధరలు అమలు చేయాలి,4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి నూతన పాలసీ మార్కెట్ సౌకర్యాన్ని రద్దు చేయాలి, వెనకబడిన ప్రాంతాల సాగునీటి ప్రాజెక్టుల కు ప్రాధాన్యతని ఇచ్చి నిధులు పెంచాలి, ఉపాధి పని దినాలు 200 రోజులు పెంచాలి 600 రూపాయలు కూలీ రేట్లు పెంచాలని ,అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడిన జిల్లా అయినందున
90%శాతముసబ్సిడీపై విత్తన వేరుశనగ కాయలుపత్తివిత్తనాలు,చిరుదాన్యవిత్తనాలురైతులకు సకాలములో అందించాలి,
జిల్లా వ్యాప్తంగా ముందస్తు వర్షాలతో రైతులు భూములను దుక్కులు చేసుకొని విత్తనానికి సిద్ధమవుతున్నారు. అయితే ప్రభుత్వం రైతులకు సబ్సిడీతో అందించే వేరుశనగ కాయలు,ప్రత్యామ్నవిత్తనాలు ఇంతవరకు వ్యవసాయ శాఖ రైతుభరోసాకేంద్రాలు నందు సిద్ధం చేయలేదు సకాలంలో వర్షాలు కురుస్తున్నందునజిల్లాపరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో అన్ని రకాల విత్తనాలు 90% సబ్సిడీతో రైతులకు అందించాలన్నారు. ఎకరాకు మూడు బస్తాలు వేరుశనగ కాయలు అందించాలని. గతంలో వేరుశనగ పంట సాగు చేసి సకాలంలో వర్షాలు కురవక రైతులు తీవ్రంగా నష్టపోయారని. రైతుల దగ్గర డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారిని ప్రభుత్వం ఆదుకోవాలని. చేనేతకార్మికులకుఏడాదికి 36,000వేలు అందించాలి, అకాలవర్షాలవలనరైతులకునష్టపరిహారముఅందించాలి,అన్నదాతసుఖీభవక్రింద రైతులకు 20వేలురూపాయలు అందించాలని రైతుసంఘముగాడిమాండ్ చేస్తున్నాము.
ఈ కార్రక్రమములో చేనేతమండలకార్యదర్శిచేనేతమధు,సీపీఐమండలసహాయకార్యదర్శి, చికెన్ బాషా,నారప్ప,రామసుబ్బారెడ్డి,మధురెడ్డి,మసూద్ వలి,నాగరాజు,శంకర,క్రిష్ణమూర్తి,మల్లికార్జున,బాషా,నల్లక్క,లక్ష్మమ్మ, వేంకటెష్,పుల్లయ్య,కిష్టా,తదితరులుపాల్గోనడమైనది.

AP 4PG 21 05 2025 WEDNESDAY qxp_Layout 1 20-05-2025 10:55 PM Page 3









# నిమ్మరసం రోజూ తాగితే.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?



పసుపు పచ్చని రంగులో నిగనిగలాడే నిమ్మ ప్రకృతి మనకు ప్రసాదించిన ఓ అద్భుతమైన వరం. ఈ పుల్లటి, గుండ్రని పండులో ప్రోటీన్, కొవ్వు, విటమిన్ సి, కాల్షియం, ఫోలేట్, పొటాషియం వంటి పోషకాల పవర్‌హౌస్. పోషకాలతో నిండి ఉన్న నిమ్మ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి, గుండె జబ్బుల ముప్పును తగ్గిస్తాయి, మూత్రపిండాల్లో రాళ్లను నివారిస్తాయి. శరీర కణజాలం పెరుగుదల, అభివృద్ధి, మరమ్మత్తుకు విటమిన్ సీ కీలక పాత్ర పోషిస్తుంది. వేసవిలో నిమ్మరసం.. బెస్ట్ రిఫ్రెష్ డ్రింక్ అని చెప్పొచ్చు. నిమ్మరసం రోజూ తీసుకుంటే.. మన ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

గొంతు నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది..

గొంతు నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది..

నిమ్మరసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది గొంతును శుభ్రపరుస్తుంది, మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మీరు గొంతు నొప్పితో బాధపడుతుంటే.. ఒక గ్లాస్ గోరువెచ్చని నీళ్లలో అరస్పూన్ తేనె, స్పూన్ నిమ్మరసం కలిపి తాగితే మీకు త్వరగా ఉపశమనం లభిస్తుంది.

కిడ్నీలో రాళ్లను దూరంగా ఉంచుతుంది..

నిమ్మరసం మూత్రంలో సిట్రేట్ స్థాయిలను పెంచి.. మూత్రపిండాల్లో రాళ్లను నివారిస్తుంది. సిట్రేట్ కాల్షియంకు అతుక్కుంటుంది, ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా సహాయపడుతుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది..

నిమ్మరసం, నిమ్మ తొక్కలో పెక్టిన్ అనే కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది లివర్‌లో జీర్ణ ఎంజైమ్‌ల ఏర్పాటుకు ప్రోత్సహిస్తుంది. ఇది మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు ఉన్నవారు నిమ్మరసం తీసుకుంటే చాలా మంచిది. నిమ్మరసం మీ శరీరం నుంచి వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. (%ఙఝస్త్రవ

%బ్లడ్ షుగర్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది..

నిమ్మరసంలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్‌ని అదుపులో ఉంచుతుంది.. తద్వారా చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. నిమ్మరసం తీసుకుంటే డయాబెటిస్ వచ్చే ముప్పు తగ్గుతుంది. షుగర్ పేషెంట్స్ రోజూ నిమ్మరసం తాగితే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి.

బరువు తగ్గుతారు..

నిమ్మకాయలో పెక్టిన్ ఉంటుంది. నిమ్మరసం మీకు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. నిమ్మరసంలో ఫైబర్ మెండుగా ఉంటుంది.. దీనిలో ఉండే లో డెన్సిటీ ఫైబర్ శరీరంలో పేరుకున్న కొవ్వును కరిగించడానికి, బరువు తగ్గించడానికి సహాయపడుతుంది.

యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి..
ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుంది..

నిమ్మకాయల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్ సి మన శరీరంలో తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. ఇది ఇన్ఫెక్షన్లు, అంటువ్యాధుల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. విటమిన్ సి వాపును తగ్గిస్తుంది, కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించి.. గాయాలు వేగంగా మానేలా తోడ్పడుతుంది. నిమ్మరసం యాంటీ ఆక్సిడెంట్ల అద్భుతమైన మూలం. ఇది ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా.. మీ కణాలను రక్షించి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది



# కొబ్బరి నూనెలో ఇది కలిపి రాస్తే చుండ్రు తగ్గి జుట్టు బాగా పెరుగుతుంది..

జుట్టు అందంగా, షైనీగా ఉంటే ఆ అందం అంత ఇంత కాదు. చూడ్డానికి అందమైన జుట్టు కావాలని అందరికీ ఉంటుంది. కానీ, అనేక కారణాలతో చాలా మంది జుట్టు సమస్యలతో బాధపడుతుంటారు. అందులో జుట్టు రాలడం, చిట్లిపోవడం, చుండ్రు సమస్యలు ఉంటాయి. అయితే, ఇందులో చుండ్రు సమస్య దూరమవ్వాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో ఇప్పుడు చూద్దాం.



కర్పూరం..
కర్పూరాన్ని చాలా మంది తమ ఇళ్ళలో వాడుతుంటారు. దీని వల్ల జుట్టుకి కూడా మేలు జరుగుతుంది. కర్పూరాన్ని కొబ్బరినూనెలో కలిపి రాయడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో చూద్దాం.

చుండ్రు..
కొబ్బరి నూనె, కర్పూరాన్ని కలిపి రాయడం వల్ల అది బలమైన యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కలిగి ఉంటుంది. ఈ రెండింటికి కలయిక వల్ల స్కాల్ఫ్ ఫంగస్, బ్యాక్టీరియా, దురద, అలర్జీలు దూరమవుతాయి.

పేలు..
చాలా మంది పేల సమస్యతో తెగ ఇబ్బంది పడతారు. కర్పూర నూనె ఆ సమస్యకి కూడా చెక్ పెడుతుంది. కర్పూరంలోని యాంటీ పరాసిటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి పేలను దూరం చేస్తాయి. దీని కోసం రెండు చెంచాల కొబ్బరి నూనె, ఓ చెంచా కర్పూరాన్ని కలిపి పేస్టులా చేసి తలకి పట్టించి రాత్రంతా అలానే ఉంచి క్లీన్ చేసుకోవాలి.

జుట్టు రాలడం దూరం..

చాలా వరకూ చుండ్రు ఎక్కువగా ఉండడం వల్లే జుట్టు రాలుతుంటుంది. అలాంటప్పుడు కొబ్బరినూనెలో కర్పూరాన్ని కలిపి రాయడం వల్ల జుట్టు సమస్యలు దూరమై జుట్టు బలంగా మారత్నుంది.

తెల్ల జుట్టు దూరం..
కర్పూరం, కొబ్బరినూనె జుట్టు పెరుగుదలలో వచ్చే సమస్యల్ని దూరం చేసి పొడవుగా, మందమైన జుట్టుని పొందేందుకు సాయపడుతుంది. ఈ నూనె రాయడం వల్ల జుట్టు తెల్లబడే సమస్యని కూడా దూరమవుతుంది.

జుట్టుకి మెరుపు..
కొంతమంది జుట్టుని చూస్తే నిర్జీవంగా మారి ఇబ్బందిగా కనిపిస్తుంది. ఇలాంటి సమస్య దూరమయ్యేందుకు, జుట్టు మృదువుగా మారేందుకు కర్పూర నూనె బాగా హెల్ప్ అవుతుంది.

ఎలా వాడాలి..
మీకు ఎంత నూనె అవసరమో అది తీసుకుని అందులో ఒకటి లేదా రెండు కర్పూర బిళ్ళలను వేయాలి. మొత్తం కరిగాక దానిని జుట్టుకి అప్లై చేయాలి. దీని వల్ల తల చల్లగా అనిపిస్తుంది. స్కాల్ప్ సున్నితంగా మారతుంది. అలా రాశాక.. 4 గంటలు వీలైతే రాత్రంతా ఉంచండి. ఇలా వారానికి 2 నుంచి 3 సార్లు చేయండి. దీంతో బెస్ట్ బెనిఫిట్స్ మీ సొంతమవుతాయి.

# ఈ మూలికతో రక్తంలో యూరిక్ యాసిడ్స్ తగ్గుతాయట..

ఆయుర్వేదంలో ఎన్నో మూలికలు ఉన్నాయి. వీటిని అనేక సమస్యలకి పరిష్కారంగా పనిచేస్తాయి. వీటిలో ఎక్కువగా తులసి, తిప్పతీగ, అశ్వగంధ గురించే తెలుసు. కానీ, తెలుసుకోవాల్సిన మరో మూలిక కూడా ఉంది. అందులో ఒకటే నేల ఉసిరి.
ఆయుర్వేద నిపుణుల ప్రకారం..

నేల ఉసిరి లివర్, కిడ్నీ సమస్యలకి చక్కని పరిష్కారమని నోయిడా %జు%-260 సెక్టార్ 27లోని కపిల్ త్యాగి ఆయుర్వేద క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కపిల్ త్యాగి చెబుతున్నారు. దీనిని తీసుకోవడం వల్ల మరిన్ని లాభాలు కూడా ఉన్నాయని, జీర్ణక్రియ, ఇమ్యూనిటీ బలంగా మారుతుందని చెబుతున్నారు.
నేల ఉసిరి అంటే..

ఈ నేల ఉసిరి ఇప్పుడు కాదు.. సుమారు 2 వేల సంవత్సారకు ముందే ఆయుర్వేదంలో వాడారని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు ఆరోగ్యాన్ని కాపాడతాయి. దీని మొక్క చూడ్డానికి సన్నని ఆకులతో కొమ్మలతో నిండి ఉంటుంది. ఇది సుమారు 2 అడుగుల వరకూ పెరుగుతుంది. కేవలం ఈ మొక్క ఆకుల్నే కాదు పువ్వులు, కాండాన్ని కూడా అనేక రకాలుగా ఉపయోగిస్తారు.
కిడ్నీ సమస్యలు దూరం..

ఈ ఆయుర్వేద మూలికని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లోని రాళ్ళు తగ్గిపోతాయి. ఇందులోని ప్రత్యేక గుణాలు రాళ్ళని బ్రేక్ చేస్తాయి. అందుకే, దీనిని 'స్టోన్ బ్రేకర్' అంటారు. ఈ మూలికలోని ఆల్కలీన్ కిడ్నీలోని రాళ్ళని తగ్గిస్తుంది. మూత్ర విసర్జనని పెంచుతుంది. ఇతర మందుల కంటే దీనిని తీసుకోవడం వల్ల మందులా పని చేస్తుంది.
పిత్తాశయ రాళ్ళు కూడా..

దీనిని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లోని రాళ్ళు మాత్రమే కాదు. పిత్తాశయ రాళ్ళు కూడా దూరమవుతాయి. ఇందులోని ఆల్కలీన్ గుణాలే దీనికి కారణం. దీనిని ఈ సమస్యలకి పరిష్కారంగా కొన్ని రోజులుగా వాడుతున్నారు.
%ూశ్రీంశీ =ఝుం% : వీటిని తింటే గ్యాస్, మలబద్ధకం దూరమవుతాయి..
అల్సర్స్..
అల్సర్స్..

నేల ఉసిరి తీసుకోవడం వల్ల కడుపులోని అల్సర్స్ దూరమవుతాయి. కడుపులోని బ్యాక్టీరియాని దూరం చేసేందుకు ఇవి బాగా పనిచేస్తాయి. కడుపులోని సమస్యల్ని దూరం చేసేందుకు ఈ మూలిక బాగా పనిచేస్తుంది.

బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్..



యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు పుష్కలంగ ఉన్న నేల ఉసిరిని తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల డయాబెటిక్ పేషెంట్స్‌కి మంచిదని చెబుతున్నారు నిపుణులు. అయితే, దీనిని మీరు డాక్టర్ సలహాతోనే తీసుకోవాలని గుర్తుపెట్టుకోండి.
యూరిక్ యాసిడ్స్..

రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు గౌట్ సమస్య వస్తుంది. అలాంటి సమస్యని ఈ మూలిక దూరం చేస్తుంది. దీనిలో యాంటీ గౌట్ లక్షణాలు ఉంటాయి. వీటితో పాటు దీనిని రెగ్యులర్‌గా తీసుకుంటే ఆర్థరైటిస్ లక్షణాలు కూడా తగ్గుతాయి.
లివర్‌కి మంచిది..

లివర్ ఆరోగ్యాన్ని కాపాడడంలో నేల ఉసిరి ఆయుర్వేద టానిక్ అని చెప్పొచ్చు. దీనిని లివర్ ఆరోగ్యాన్ని కాపాడి, పిత్తాశయ పనితీరుని మెరుగుపరుస్తుంది.
ఇతర లాభాలు..

దీనిని తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థని మెరుగుపరిచి బలంగా తయారవుతుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. స్కిన్ ప్రాబ్లమ్స్ దూరమై, కఫ, పిత్త దోషాలని బ్యాలెన్స్ చేస్తుంది.
ఎలా వాడాలి..

ఈ మూలికను పొడి, రసం, పేస్ట్ రూపంలో ఎలా అయినా తీసుకోవచ్చు. అయితే, డాక్టర్, ఆయుర్వేద నిపుణుల సలహాతోనే తీసుకోవాలి. వారు మిమ్మల్ని పరీక్షించి ఎంత తీసుకోవాలి.. ఎలా తీసుకోవాలో చెబుతారు. అప్పుడే మీ సమస్యలన్నీ దూరమవుతాయి.

AP 4PG 21 05 2025 WEDNESDAY qxp_Layout 1 20-05-2025 10:55 PM Page 4



# తండేల్ తర్వాత భారీగా పెరిగిన సాయిపల్లవి ఆస్తులు..

భారతీయ చిత్ర పరిశ్రమలో ఎందరో హీరోయిన్లు వచ్చారు, వెళ్లారు .. కానీ కొందరు మాత్రమే ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఇలాంటి వారిలో లేడీ పవర్‌స్టార్ సాయిపల్లవి కూడా ఒకరు. ఎక్స్‌పోజింగ్, గ్లామర్ షోకు దూరంగా నటనకు ప్రాధాన్యమున్న పాత్రల్లో నటిస్తూ దూసుకెళ్తున్నారు సాయిపల్లవి. ఆమె ఓ సినిమా చేసిందంటే ఖచ్చితంగా అందులో ఏదో ఒక విషయం ఉంటుందని ప్రేక్షకులు అనుకునే స్థాయికి సాయిపల్లవి చేరుకున్నారు. ఈరోజు సాయిపల్లవి పుట్టినరోజు.. ఈ సందర్భంగా ఆమె గురించి ఆసక్తికర విషయాలు మీకోసం?

9 మే 1992న తమిళనాడులోని కోటగిరిలో జన్మించారు సాయిపల్లవి. ఆమె పూర్తి పేరు సాయిపల్లవి సెంథామరై కణ్ణన్. స్వతహాగా డాక్టర్ కాబోయే యాక్టర్ అయ్యామని చాలా మంది నటీనటులు చెబుతుంటారు. కానీ డాక్టర్ చదివిన తర్వాత యాక్టర్ అయిన అతికొద్దిమంది నటీనటుల్లో సాయిపల్లవి కూడా ఒకరు. జార్జియాలోని టిబి స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదివారు పల్లవి. డ్యాన్స్ అంటే ఎంతో ఇష్టపడే సాయిపల్లవి తొలుత విజయ్ టీవీలో ఓ డ్యాన్స్ షోలో పార్టిసిపేట్ చేశారు. ఆ తర్వాత 2009లో ఈటీవీలో ప్రసారమైన పాపులర్ డ్యాన్స్ ఢీ అల్టిమేట్ డ్యాన్స్ షో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూరి మాన్, ధామ్ ధూమ్ అనే సినిమాల్లో చిన్న పాత్రల్లో మెరిశారు.

ప్రేమమ్‌తో హీరోయిన్‌గా ఎంట్రీ 2015లో మలయాళంలో వచ్చిన ప్రేమమ్‌తో సాయిపల్లవి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఈ సినిమాకు స్వయంగా కొరియోగ్రాఫర్‌గానూ ఆమె వ్యవహరించారు. ఫిదా సినిమాలో భానుమతిగా తెలుగువారిని పలకరించిన సాయిపల్లవి నాటి నుంచి కుర్రాళ్లకు ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయారు. ఆ వెంటనే మిడిల్ క్లాస్ అబ్బాయి, పడిపడి లేచే మనసు, లవ్ స్టోరీ, శ్యామ్ సింగరాయ్, విరాట పర్వం, తండేల్ సినిమాలలో నటించారు. గ్లామర్ షోకు, స్కిన్ షోకు దూరంగా ఉండే సాయిపల్లవి కోట్ల రూపాయల రెమ్యునరేషన్ ఇచ్చినా ఆ ప్రాజెక్ట్స్ చేయరు.

డ్యాన్సర్ టూ లేడీ పవర్‌స్టార్ సాయిపల్లవి వివాదాలకు దూరం.. తన పనేంటో తాను చూసుకుని వెళ్లిపోతుంది. ఒకప్పుడు డ్యాన్స్ షో మధ్యలోనే ఎలిమినేట్ అయి ఇప్పుడు లేడీ పవర్‌స్టార్‌గా ఎదిగిన సాయిపల్లవి జీవితం ఎందరికో ఆదర్శం. ఐశ్వర్యరాయ్, మాధురి దీక్షిత్ అంటే ఆమెకు ఎంతో ఇష్టం. నటి, డ్యాన్సర్ కావడం వెనుక తనకు వారిద్దరే ఆదర్శమని సాయిపల్లవి పలు సందర్భాల్లో తెలిపారు కూడా. అందరు హీరోయిన్స్ మాదిరిగా వాణిజ్య ప్రకటనల్లో నటించి కోట్ల రూపాయలు సంపాదించాలని ఆమె అస్సలు అనుకోదు.

కోట్లు ఆఫర్ చేసినా నో బ్రాండ్ అండార్స్‌మెంట్స్ విషయంలోనూ ఆమె చాలా పక్కాగా ఉంటారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనల్లో తాను నటించనని చాలా హుందాగా తెలిపారు సాయిపల్లవి. తండేల్‌తో ఈ ఏడాది ఘన విజయం అందుకున్న సాయిపల్లవి



రీసెంట్‌గా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. ఏక్‌దీన్‌తో పాటు ఏకంగా రణబీర్ కపూర్ సంసన రామాయణ సినిమాలో సీత క్యారెక్టర్ దక్కించుకుంది. ఈ సినిమాలతో నార్త్ ఆడియన్స్‌ను కూడా ఆమె ఫిదా చేసే అవకాశం లేకపోలేదు. ఇండస్ట్రీలో అడుగుపెట్టి దాదాపు పదేళ్లు కావొస్తుండగా భారతదేశంలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే నటీమణుల్లో సాయిపల్లవి కూడా ఒకరు.

సినిమాకు రూ.8 కోట్ల రెమ్యునరేషన్ అమరన్ సినిమాకు రూ.5 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్న సాయిపల్లవి ఆ సినిమా తర్వాత నుంచి తన పారితోషికాన్ని రూ.8 నుంచి రూ.10 కోట్ల మధ్యలో ఫిక్స్ చేసినట్లు టాక్. రామాయణ కోసం ఆమె భారీ మొత్తం ఛార్జ్ చేస్తున్నట్లు ఫిలింనగర్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. సాయిపల్లవి ఆస్తుల విలువ రూ.50 కోట్ల వరకు ఉంటుందని సోషల్ మీడియా టాక్. తన సహజ నటనతో కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్న సాయిపల్లవి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కోరుకుంటోంది ఫిల్మీబీట్.

# అనంత ప్రభ సినిమా

## చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్‌ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్‌ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# కలియుగం 2064 మూవీ రివ్యూ అండ్ రేటింగ్

ప్రపంచ యుద్ధం తర్వాత సంపన్న వర్గం రెసిడెంట్స్ అనే ప్రాంతాన్ని నిర్మించుకొంటారు. ఇక ఆకలికి అలమటించే పేదవాళ్లంతా లిబరేటర్స్‌గా ఓ రకమైన బానిసలుగా బతుకుతుంటారు. ఈ పరిస్థితుల్లో లిబరేటర్స్‌కు చెందిన భూమి (శ్రద్దా శ్రీనాథ్), మరో వ్యక్తి (కిషోర్) రెసిడెంట్స్ వర్గానికి చెందిన థామస్ (ఇనియన్ సుబ్రమణి) చేతిలో బందీలుగా మారిపోతారు

రెసిడెంట్స్ అనే వర్గాన్ని ఎందుకు క్రియేట్ చేశారు? అలాగే లిబరేటర్స్‌ను ఎందుకు బందీలుగా మార్చారు? భూమిని థామస్ బంధించింది ఎందుకు? పేద వాళ్లను బందీగా చేసిన థామస్ టార్గెట్ ఏమిటి? భూమి, కిషోర్ ఎలాంటి వివక్షను అనుభవించారు? అసలు రతి ఎవరు? 2064 సంవత్సరంలో జరిగే సంఘటనలకు కల్కికి ఉన్న సంబంధం ఏమిటి? కల్కి వచ్చి రెసిడెంట్స్‌ను శిక్షించాడా? లిబరేటర్స్‌కు ఎలాంటి స్వేచ్ఛను భూమి కల్పించింది? అనే ప్రశ్నలకు సమాధానమే కలియుగమ్ 2064 సినిమా కథ. ప్రపంచ యుద్ధం తర్వాత ఆహారం కరువై, నీటి ఎద్దటి ఏర్పడితే ఏం జరుగుతుందనే ఆసక్తికరమైన పాయింట్‌తో ఓ యాక్షన్, థ్రిల్లర్‌ను ప్రమోద్ సుందర్ ఆసక్తికరంగా తెరకెక్కించారు. ఇప్పటి వరకు ఏ సినిమాలోను టచ్ చేయని పాయింట్‌ను తీసుకొని ప్రేక్షకుడికి కొత్త అనుభూతిని పంచే ప్రయత్నం అందించాలనే తపన దర్శకుడిలో కనిపించింది. కానీ, కథ, కథనం, పాత్రల డిజైన్‌ను ఇంకా అర్ధవంతంగా చేసి ఉంటే.. డెఫినెట్‌గా ఫీల్ గుడ్ థ్రిల్లర్ అయి ఉండేదనిపిస్తుంది. బాగా బతుకాలనుకొనే వారు సాధారణ ప్రజలను బానిసలుగా చేసుకోవాలనుకొంటారనే పాయింట్‌ను తెర మీద ఆసక్తికరంగా చూపించాడు. భీకర యుద్దాల తర్వాత సాధారణ ప్రజలకు సంబంధించిన ఆహార భద్రతపై ఆలోచింప చేసే విధంగా సినిమాను రూపొందించారు.

విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకొనే శ్రద్దా శ్రీనాథ్ మరోసారి బరువైన, భావోద్వేగంతో కూడిన పాత్రతో ఆకట్టుకొన్నారు. సినిమాలోని ప్రధాన సన్నివేశాలను ఆమె తన పెర్ఫార్మెన్స్ ద్వారా ఎలివేట్ చేసిన విధానం బాగుంది. కిషోర్, ఇనియన్ సుబ్రమణి ఇప్పటి వరకు తెర మీద కనిపించని పాత్రల్లో నటించడమే కాకుండా మెప్పించారు. ఈ పాత్రల డెప్త్ ఇంకా ఉండి ఉంటే.. కల్కి జోనర్‌లో బెటర్‌గా ఉండేదనిపిస్తుంది. ఇతర పాత్రల్లో నటించిన వారంతా పర్వాలేదనిపించారు. టెక్నికల్ విషయాలకు వస్తే.. ఈ సినిమాకు సినిమాటోగ్రఫి, మ్యూజిక్, ఆర్ట్ విభాగాల పనితీరు హైలెట్. డిఫరెంట్ టోన్‌తో సన్నివేశాలను కే రామ్ చరణ్ అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమా కోసం వాడిన లైటింగ్, కలర్ ప్యాటర్న్ సీన్లను మరింత రిచ్‌గా కనిపించేలా చేసింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పలు సన్నివేశాలను ఎలివేట్ చేయడమే కాకుండా ఓ మూడ్‌ను క్రియేట్ చేసింది. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ ఈ సినిమాకు ప్లస్ పాయింట్. అలాగే నిర్మాతలు కేఎస్ రామకృష్ణ, కే రామ్ చరణ్ అనుసరించిన నిర్మాణ విలువలు సినిమాపై వారికి ఉండే అభిరుచి, తపన కనిపించింది. ప్రొడక్షన్ వాల్యూస్ హై రేంజ్‌లో ఉన్నాయి. యుద్దాల వల్ల ఆహార, నీటి కొరత ఏర్పడితే.. మానవుడు ఎలాంటి భరి తెగింపుకు దిగుతాడు. వారి ఆహారం ఏమౌ ఉంటుందనే విషయాన్ని భవిష్యత్‌లోకి వెళ్లి తన విజన్‌ను దర్శకుడు ప్రమోద్ ఆవిష్కరించిన తీరు ఆలోచింప చేస్తుంది. అలాగే కల్కి సినిమా రేంజ్‌లో ఆ సినిమా కంటే ముందే ఇలాంటి పాయింట్‌ను ఆయన ఆలోచించడం ఆయన టాలెంట్‌కు నిదర్శనంగా నిలిచింది. అయితే కథ, కథనాలపై మరింత కసరత్తు చేయకపోవడం ఈ సినిమాకు మైనస్ పాయింట్‌గా కనిపిస్తుంది. కల్కి తరహా జోనర్ సినిమాలను ఇష్టపడే వారికి డెఫినెట్‌గా ఈ సినిమా నచ్చుతుంది. శ్రద్దా శ్రీనాథ్, ఇనియన్, కిషోర్ పెర్ఫార్మెన్స్ కొత్త అనుభూతిని క్రియేట్ చేస్తుంది. కొత్తదనం కోసం తపించే ప్రేక్షకులకు సినిమాలోని సన్నివేశాలు, కథ డెఫినెట్‌గా ఓ థ్రిల్‌ను అందిస్తాయి. ఈ సినిమాను థియేటర్‌లోనే చూడండి..
లు అనుకోదు.






PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com